# లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతం చేయాలి

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట రూరల్, అక్టోబర్ 10: లయన్స్‌క్లబ్ సేవలు పల్లెపల్లెలో విస్తృతం చేసి, వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలందించాలని పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పేట మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో నారాయణపేట లయన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సభ్యులు తోటి మానవులకు సహాయం అందించడంలో సైనికుల్లా పనిచేయ్యాలన్నారు. మెగా క్యాంప్‌లో గుండె, నరాలు, కంటి సంబంధ వ్యాధులకు పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు. వైద్యశిబిరంలో మొత్తం 672 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణభట్టడ్, క్లబ్ టౌన్ అధ్యక్షుడు సంపత్‌ధారక్, కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, కోశాధికారి మహేశ్, గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ దామోదర్‌రెడ్డి, జెడ్పీకోఆప్షన్ తాజుద్దీన్, దర్గా సాహెబ్ సయ్యద్ జలాల్ ఉస్సేని, లయన్స్‌క్లబ్ సభ్యులు సుదర్శన్ రెడ్డి,డాక్టర్ మధూసూధన్‌రెడ్డి,సత్యరెడ్డి,మధూసూధన్ రెడ్డి,నారాయణగౌడ్, లింగం, రాముసింగ్ పాల్గొన్నారు.



కొల్లంపల్లిలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి

## మీడియా సెంటర్ ప్రారంభం



మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష, డీపీఆర్వో రషీద్

నారాయణపేట టౌన్, అక్టోబర్ 10: కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీహర్ష మీడియా సెంటర్, ఎంసీఎంసీ సెల్‌లను ప్రారం భించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఎస్‌డీసీ రాజేందర్‌గౌడ్, డీపీఆర్వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

మరికల్, అక్టోబర్ 10 : మండల పరిధిలోని ఎలిగండ్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం పీడీ వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు ఇస్తున్న పౌష్టికాహారం గుర్చి అడిగి తెలుసుకున్నారు. ఖచ్చింతగా పౌష్టికాహారం అందించాలని సుచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో గర్భిణులకు సీమాంతలు, చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యసం తదితర కార్యక్రమలు చేపట్టాలని అన్నారు. సమస్యలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్ర నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు.

## వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు

పాలమూరు, అక్టోబర్ 10 : మహబూబ్‌నగర్ మండలం మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామికి ఆలయ అర్చకులు ఘనారాధన అగ్నిగుండం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అళహరి మధుసూదన్‌కుమార్, రామకృష్ణ, ఈవో శ్రీనివాసరాజు, పురంతులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం నిల్వ చేస్తే చర్యలు



తాసీల్దార్ భరత్ ఎదుట బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ ఎస్సై

కోయిలకొండ, అక్టోబర్ 10 : ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం తీసుక వచ్చి నిల్వ చేస్తే చర్యలు తప్పవని తాసీల్దార్ భరత్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని గ్రామాల నుంచి 11 మందిని ఎక్సైజ్ ఎస్సై కరుణ తాసీల్దార్ ముందు బైండ్‌వర్ చేశారు. ప్రభుత్వం నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మనోధైర్యంతో జీవించాలి

అమరచింత, అక్టోబర్ 10: సమాజంలో సమస్యలు లేని మనిషిలేడని, చిన్న చిన్న సమస్యలను మనసులో పెట్టుకుని మానసికంగా ధైర్యం కోల్పోయి కుంగుపోయేకన్నా.. సమస్యలను ఎదిరించి మనోధైర్యంతో జీవించాలని అమరచింత ప్రభుత్వ దవాఖాన వైద్యురాలు రూపశ్రీ సూచించారు. మంగళవారం ఆమె దవాఖాన సిబ్బందితో కలిసి వైద్యం కోసం వచ్చిన వారికి చికిత్సలు చేసిన అనంతరం మానసిక వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఆర్థిక, అనారోగ్య సమస్యలను ఎదిరించి నిలవాలి తప్పా.. మానసిక ఆలోచనతో కొంతమంది ఆత్మహత్యల వైపు చూడడం సరికాదన్నారు. ప్రభుత్వం మానసిక రోగులకు మనోధైర్యం కల్పించేందుకు 1,416 టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రవేశపెట్టిందని అవగాహన కల్పించారు.

## ఆరోగ్యమైనజీ వితంతోనే సార్థకత

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 10 : సం పూర్ణ ఆరోగ్యంతో జీవితం సార్థకతమవుతుందని మా నసిక విభాగం హెచ్‌వోడీ డాక్టర్ అశోక్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎస్ దవాఖానలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్‌వోడీ డాక్టర్ కె. అశోక్ హాజరై మాట్లాడారు. ప్రతి మనిషి శారీరకంగా ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్ శ్రీరాంరెడ్డి, గైనకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జయంతిరెడ్డి, మానిసక విభాగం అసిస్టేంట్ డాక్టర్ విజయరాజ్‌ప్రతీక్, డాక్టర్ అఖిల, డాక్టర్ రాహుల్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ భార్గవ స్వరాజ్, ఇతర పోస్ట్ గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు ఉన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌వీఎస్ డాక్టర్లు

## 15 నుంచి శరన్నవరాత్రోత్సవాలు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 10: పట్టణంలోని ఈశ్వర్ మందిర్‌లో ఈనెల 15 నుంచి దేవిశరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మడి దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు , 25వ తేదీన నిమజ్జనోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## వనపర్తి పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా భాస్కర్

పాలమూరు, అక్టోబర్ 10 : పాలమూరు విశ్వవిద్యాయ పరిధిలోని ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అన్కమ్ భాస్కర్‌ను పీయూ వీసీ లక్ష్మీ కాంత్‌రాథోడ్ మంగళవారం వనపర్తి పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఈ సందర్భంగా పీయూ రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నెరవేరిన గిరిజనుల చిరకాల వాంఛ

- పుట్టోనిపల్లితండాకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి
- రూ.కోటీ 68లక్షలతో బీటీ రోడ్డు ఏర్పాటు
- ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజనులు



పుట్టోనిపల్లితండాకు నూతనంగా నిర్మించిన బీటీరోడ్డు

నవాబ్‌పేట, అక్టోబర్ 10 : మండలంలోని పుట్టోనిపల్లి తండా వాసుల దశాబ్దాల కల సాకారమైంది. దశాబ్దాల కాలంగా గతుకుల రోడ్డుపై నరకం అనుభవించిన తండా వాసులకు ఇకపై అవస్థలు తప్పనున్నాయి. పోమాల జెడ్పీ రోడ్డు నుంచి పుట్టోనిపల్లితండాకు ఇటీవల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో తండావాసుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళ్తే మం డలంలోని పుట్టోనిపల్లితండా గతంలో పోమాల గ్రామ పం చాయతీకి అనుబంధంగా ఉండేది. గతంలో తెలంగాణ ప్ర భుత్వం తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించిన సం దర్భంలో పుట్టోనిపల్లితండాను కూడా ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. కాగా అభివృద్ధికి ఆమడ దూరం లో ఉన్న తండాను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. తండాకు ప్రధాన సమస్యగా ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మట్టి రోడ్డును బీటీగా మార్చేందుకు ఆరు నెలల కిందట రూ.కోటి68లక్షలు మంజూరు చేయించారు. పోమాల నుంచి పుట్టోనిపల్లితండాకు ఇటీవల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో రోడ్డు వసతి సక్రమంగా లేక తండావాసులు మల్కాపూర్ మీదుగా సుమారు 3కిలో మీటర్లు అదనంగా ప్రయాణం చేసేవారు. పోమాల నుంచి పుట్టోనిపల్లితండాకు మట్టి రోడ్డు గతంలో నడకదారికి కూడా ఇబ్బందికరంగా ఉండేది. ఇటీవల బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో తండావాసులతోపాటు తిమ్మయ్యపల్లి గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### గతంలో నరకం కన్పించేది



పుట్టోనిపల్లితండా నుంచి పోమాల, నవాబ్‌పేట వెళ్లాలంటే గతంలో నర కం కన్పించేది. వర్షాకాలంలో నడకదారికి కూడా ఇబ్బంది కరంగా ఉండే ది. చాలా కాలంపాటు మల్కాపూర్ గ్రామం మీదుగా రాకపోకలు చేసేవా ళ్లం. ఇప్పుడు తండావాసులు బీటీ రోడ్డుపై హాయిగా ప్రయాణం సాగిస్తున్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతోనే బీటీరోడ్డు నిర్మాణం పూర్తయింది. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి, సీఎం కేసీఆర్‌కు తండావాసులు రుణపడి ఉంటాం.

**- తరుణ్‌నాయక్, సర్పంచ్, పుట్టోనిపల్లి తండా**

### చాలా సంతోషమేస్తున్నది



పోమాల గ్రామం నుంచి పుట్టోనిపల్లి తండాకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషమేస్తుంది. గతంలో తండా నుంచి బయట గ్రామాలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడేవారం. మా తం డాకు రోడ్డు వేయించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.

**- రేఖ్యానాయక్, పుట్టోనిపల్లితండా వాసి**